# సాంస్కృతిక నిలయం.. కళల భాండాగారం

**కళావస్తు ప్రదర్శన శాలలపై డిజిటల్ సాంకేతికత– సామాజిక మాధ్యమాల ప్రభావం**

- కళావస్తు ప్రదర్శనశాలలు భారతదేశం సహా ప్రపంచానికి ఎంత ముఖ్యమైనవో, ఆయా దేశాల/ ప్రాంతాల కళా చరిత్రను, సంస్కృతిని, వారసత్వాన్ని అవి ప్రపంచానికి ఎలా విశదం చేస్తాయో ఈ వ్యాసం వివరిస్తుంది. 21వ శతాబ్దంలో తమ ఉనికిని, ఔచిత్యాన్ని లోకానికి చాటుతున్న దేశాల గురించి తెలియజేస్తుంది. హైదరాబాద్‌లోని ప్రధాన కళావస్తు ప్రదర్శన శాల... 'సాలార్‌జంగ్ మ్యూజియం'ను ఈ వ్యాసం ఒక నమూనాగా స్వీకరించి, భవిష్యత్తులో డిజిటల్ మాధ్యమాల్లో దీనికి ప్రాచుర్యం పెంచే దిశగా దృష్టి సారిస్తుంది.
- ప్రదర్శనశాలలు శక్తిమంతమైన ప్రదేశాలు. వీటిలో అరుదైన కళాఖండాలన్నీ ఓ క్రమపద్ధతిలో చక్కగా అమర్చబడి ఉంటాయి. వీటన్నిటినీ చూడటం ద్వారా తమనుతాము అర్థం చేసుకోవడానికి, విజ్ఞానం పొందడానికి అన్ని వర్గాల ప్రజలు ప్రదర్శనశాలలను సందర్శిస్తారు. వీటిలో 'కళావస్తు' ప్రదర్శనశాలలు ప్రత్యేకమైనవి. ప్రపంచం నలుమూలల నుంచి లేదా నిర్దిష్ట ప్రాంతాల నుంచి సేకరించిన కళాఖండాలను ఇవి సంరక్షిస్తూ, ప్రజల కోసం ప్రదర్శిస్తాయి.
- ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఇలాంటి ప్రదర్శనశాలలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటిలో ప్రతి ఒక్కటీ తనదైన దృక్కోణం, విశిష్ట కళాఖండాల సేకరణకు ప్రసిద్ధి చెందాయి. కళావస్తు ప్రదర్శనశాల ఒక ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థకు చెందినది కూడా కావచ్చు. అవి ప్రజలకు విజ్ఞానం, ఆనందం కలిగించడం కోసం కళాఖండాలను సేకరిస్తాయి. వాటిని సంరక్షించి, ప్రదర్శిస్తూ వాటి పూర్వాపరాలను వివరిస్తాయి. సాధారణంగా చిత్రలేఖనాలు, శిల్పాలు, గృహాలంకరణ సామగ్రి (ఫర్నీచర్), డ్రాయింగ్‌లు, ప్రింట్లు, ఛాయాచిత్రాలు, వస్త్రాలు, పింగాణీ వస్తువులు, అలంకార కళలు సహా అనేక రకాల కళాత్మక వస్తు సముదాయాన్ని సేకరించి ప్రదర్శిస్తాయి.



**భారతదేశంలో ప్రదర్శనశాలలు**

- భారతదేశం తనదైన సుసంపన్న సాంస్కృతిక వారసత్వం, కళాత్మక సంప్రదాయాలను ప్రదర్శించే అనేక కళావస్తు ప్రదర్శనశాలలకు నిలయం. ఈ మేరకు దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రదర్శనశాలల జాబితాలోగల కొన్నిటి ప్రత్యేకతలను పరిశీలిద్దాం.
- నేషనల్ మ్యూజియం, న్యూఢిల్లీ: దేశంలోని అతి పెద్ద ప్రదర్శనశాలల్లో ఇదొకటి, భారత చరిత్రలోని వివిధ కాలాలకు సంబంధించిన కళలు, కళాఖండాలు, ప్రాచీన వస్తువుల విస్తృత సేకరణను ఇక్కడ చూడవచ్చు. అలాగే శిల్పం, చిత్రలేఖనం, అలంకార కళలు నాణేలు, చేతిరాత ప్రతులు వంటివెన్నో ఈ ప్రదర్శనశాలలో కనిపిస్తాయి.
- నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్ (ఎన్‌జీఎంఎ) న్యూఢిల్లీ: ఇది 1945లో ఏర్పాటు చేయబడింది. దేశంలోని ఆధునిక సమకాలీన భారతీయ కళలను ప్రదర్శించే దేశవ్యాప్త ప్రముఖ కళా సంస్థల్లో ఒకటిగా ఇది రూపొందింది. ప్రఖ్యాత భారతీయ కళాకారులు చిత్రించిన అపురూప చిత్రాలు, శిల్పాలు, ఇతర కళాకృతుల విస్తృత సేకరణను ఇక్కడ చూడవచ్చు.
- సాలార్‌జంగ్ మ్యూజియం, హైదరాబాద్ : మూసీ నది ఒడ్డునగల సాలార్‌జంగ్ మ్యూజియం ప్రపంచం నలుమూలల నుంచి ప్రైవేటుగా సేకరించిన విస్తృత కళాత్మక ప్రాచీన వస్తువుల భాండాగారం వంటిది. ఇక్కడ వివిధ సంస్కృతులు, నాగరికతలకు సంబంధించిన చిత్రాలు, శిల్పాలు, వస్త్రాలు, పింగాణీ వస్తువులు, ఫర్నీచర్ వంటివెన్నో ఉన్నాయి.
- ఛత్రపతి శివాజీ మహారాజ్ వస్తు సంగ్రహాలయ (ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియం), ముంబై : ఈ ప్రదర్శనశాలలో భారతీయ చరిత్రలోని వివిధ కాలాలకు సంబంధించిన శిల్పాలు, సూక్ష్మ చిత్రాలు, అలంకార కళలు, కళాఖండాలు సహా భారతీయ కళావైభవాన్ని అద్భుత వస్తుసేకరణను చూడవచ్చు.
- ఇండియన్ మ్యూజియం, కోల్‌కతా: భారతదేశంలోని ఈ అత్యంత ప్రాచీన, అతిపెద్ద ప్రదర్శనశాల 1814లో ఏర్పాటు చేయబడింది. భారత్ సహా ఇతర ఆసియా దేశాల సాంస్కృతిక వారసత్వాన్ని శిల్పాలు, చిత్రలేఖనాలు, నాణేలతో పాటు పురావస్తు తవ్వకాల్లో బయల్పడిన వస్తువులు సహా విస్తృత కళావస్తువులు, కళాఖండాలను ఇక్కడ చూడవచ్చు.
- గవర్నమెంట్ మ్యూజియం ఆర్ట్ గ్యాలరీ, చండీగఢ్: చండీగఢ్‌లోని ఈ ప్రదర్శనశాలలో విభిన్న కళాకృతుల విస్తృత సేకరణను చూడవచ్చు. గాంధార శిల్పాలు, సూక్ష్మ చిత్రాలు, సమకాలీన భారతీయ కళారూపాలన్నీ ఇక్కడ కనిపిస్తాయి. సింధూలోయ నాగరికతకు చెందిన కీలక ఖండాలను కూడా ఇందులో చూడవచ్చు.
- జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ, ముంబై: ముంబై నగరంలోని ప్రముఖ కళావస్తు ప్రదర్శనశాలల్లో 1952లో ఏర్పాటైన జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ ఒకటి. ఇక్కడ వర్ధమాన, ప్రముఖ భారతీయ కళాకారుల చిత్రాలతో కూడిన ప్రదర్శనలను నిర్వహిస్తుంటారు. భారత్‌లోని ప్రముఖ ప్రదర్శన శాలలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. దేశవ్యాప్తంగా కళావస్తు, చిత్రకళా ప్రదర్శన శాలలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ దేశ కళాత్మక వారసత్వంపై సందర్శకులకు ప్రత్యేక దృక్కోణాన్ని అందిస్తాయి.

**సాలార్‌జంగ్ మ్యూజియం పూర్వాపరాలు**

- హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియానిది ఓ గొప్ప, సంపన్న చరిత్ర. ఇది సాలార్‌జంగ్ కుటుంబ వారసత్వం, కళాత్మక వస్తు సేకరణపై వారి అభిరుచితో ముడిపడి ఉంది. ఇది 1912 నుంచి 1914 వరకు నిజాం పాలనలో హైదరాబాద్ ప్రధానమంత్రిగా ఉన్న సాలార్‌జంగ్ IIIగా ప్రసిద్ధుడైన నవాబ్ మీర్ యూసఫ్ అలీఖాన్ వ్యక్తిగతంగా సేకరించిన అపురూప వస్తు సంపదతో ప్రారంభమైంది.
- నిశిత కళా దృష్టిగల ఆయన ఎంతో ఆసక్తితో, అభిరుచితో ప్రపంచం నలుమూలల నుంచి అమూల్య వస్తు సంపదను 60 ఏళ్లపాటు సేకరించారు. ఆయన ప్రతినిధులు ఐరోపా, భారత్, మధ్యప్రాచ్యం, దూర ప్రాచ్య దేశాల్లో ఎప్పుడూ అపూర్వ వస్తు సంపదను అన్వేషించి సేకరిస్తుండేవారు. దాంతోపాటు ఆయన స్వయంగా విదేశీ పర్యటనల కళాత్మక వస్తుజాలాన్ని ఖర్చుకు వెనుకాడకుండా కొనుగోలు చేశారు.
- 1949లో సాలర్‌జంగ్ III మరణాంతరం ఆయన సేకరించిన ఈ విస్తృత కళావస్తు సంపద భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. ఆ తర్వాత ఈ వస్తు సంపద సాంస్కృతిక ప్రాముఖ్యాన్ని గుర్తించిన ఆయన కుటుంబం దాన్నంతటిని దేశానికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకుంటుంది. ఆ విధంగా 1951, డిసెంబర్ 16న సాలార్‌జంగ్–III పూర్వీకుల రాచమహలు 'దివాన్ దేవిడీ'లో సాలార్‌జంగ్ మ్యూజియం తలుపులు అధికారికంగా తెరచుకున్నాయి.
- అనంతర కాలంలో స్థల పరిమితులు, సంరక్షణ సంబంధిత ఇరత సమస్యల రీత్యా 1968లో దారు ఉల్ షిఫాలోని ప్రస్తుతం ఉన్న చోటుకు మార్చారు. 'సాలార్‌జంగ్ మ్యూజియం చట్టం 1961' కింద దీన్ని 'జాతీయ ప్రాధాన్యంగల సంస్థ'గా ప్రభుత్వం ప్రకటించింది. తద్వారా ఇది అత్యంత ప్రముఖ సాంస్కృతిక సంపదకు నిలయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది.

**గ్రూప్–1 ప్రత్యేకం**
**జనరల్ ఎస్సే**

- ప్రస్తుతం ఈ ప్రదర్శనశాలలో శిల్పాలు, చిత్రాలు, వస్త్రాలు సహా ఎన్నో విభిన్న సంస్కృతులు కాలాలను సూచించే 46,000 కళాఖండాలున్నాయి. దాదాపు 69,000 పుస్తకాలు, 8,000 చేతిరాత ప్రతుల గ్రంథాలయం కూడా ఉంది.
- దేశంలోని కళాభిమానులు, చరిత్ర ప్రియులు తప్పక సందర్శించాల్సిన గమ్యంగా రూపొందింది. హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం ప్రస్తుతం కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలో స్వయం ప్రతిపత్తిగల సంస్థగా ఉంది. ఇక్కడి కొత్త భవనాన్ని ఐరోపా, మొఘల్, ఇండో ఇస్లామిక్ నిర్మాణ రీతుల్లో నిర్మించారు. ఈ నిర్మాణమే కళాత్మకతకు ప్రతిబింబం కాగా ప్రదర్శనశాల సందర్శనతో మనకు అద్వితీయ కళానుభూతి కలుగుతుంది.
- తెలంగాణ రాష్ట్ర కళావస్తు ప్రదర్శనశాలల్లో డిజిటలీకరణ వినియోగం : కళావస్తు ప్రదర్శనశాలలు తమ సేకరణను విస్తృత వీక్షక ప్రజానీకానికి మరింత అందుబాటులోకి తేవడం కోసం డిజిటలీకరణ సాంకేతికతను ఎక్కువగా అనుసరిస్తున్నాయి. సున్నిత వస్తువుల పరిరక్షణ, ప్రపంచ వీక్షకులకు చేరువ కావడం, వారికి ప్రత్యక్ష సందర్శనానుభూతి కల్పనలో నవ్య సాంకేతికతల వినియోగానికి ఈ డిజిటలీకృత ప్రదర్శనశాలకు నిధులు, డిజిటల్ పరిరక్షణకు భరోసా వంటివి ప్రధాన సవాళ్లు. అయినప్పటికీ ఈ దిశగా సాలార్‌జంగ్ మ్యూజియం అవిరళ కృషి చేసింది.
- ' సాలార్‌జంగ్ మ్యూజియం గ్రంథాలయంలోని అరుదైన పుస్తకాలు సహా కళాఖండాలన్నీ డిజిటలీకరణ చేయబడ్డాయి. ముఖ్యంగా గ్రంథాలయం విషయంలో 'ఆర్ఎఫ్ఐడీ' సాంకేతికత వినియోగించారు. ఈ చర్యలతో ప్రదర్శనశాల ప్రస్తుతం విస్తృత డిజిటల్ రూపం సంతరించుకుంటుంది. ఆన్‌లైన్‌లో టికెట్ల కొనుగోలు సహా ఆన్‌లైన్ ప్రదర్శనల వంటి కొత్త కార్యక్రమాల వివరాలు ప్రపంచవ్యాప్తంగా సందర్శకుల్లో పరిశోధనాసక్తిని రేకెత్తిస్తున్నాయి.
- ప్రదర్శనశాలలోని కళాఖండాల 'ఆన్‌లైన్ ప్రదర్శన'లు ప్రజలకు వాటిని చేరువ చేయడంతోపాటు వారిలో ఉత్సాహం రగిలించే శక్తిమంతమైన ఉపకరణంగా మారాయి. ఈ వెబ్‌సైట్‌లో లైబ్రరీ పుస్తకాల జాబితా కూడా అందుబాటులో ఉంది. 'గూగుల్ ఆర్ట్స్ అండ్ కల్చర్'తో ఈ మ్యూజియానికి భాగస్వామ్యం ఉన్నందున ఇందులో 52 'ఆన్‌లైన్ ఎగ్జిబిషన్'లు అందుబాటులో ఉన్నాయి.
- మ్యూజియాన్ని నేరుగా సందర్శించలేని కళా సాంస్కృతిక ఔత్సాహికులకు ఈ 'ఆన్‌లైన్ ఎగ్జిబిషన్'లు ఆసక్తికరంగా ఉంటాయి. వీటికితోడు కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రవేశపెట్టి నేటికి కొనసాగిస్తున్న అనుభవం కూడా వారు పొందగలరు. ఈ ప్రదర్శనల్లో పహాడీ పెయింటింగ్స్, ఎపిక్స్ ఆఫ్ ఆర్ట్స్, కలర్ మీట్స్ సౌండ్ వంటివి ఎన్నో ఉన్నాయి.

## ప్రదర్శనశాలలు- సామాజిక మాధ్యమాలు

- ప్రదర్శనశాలలు ప్రేక్షకులతో అనుసంధానమై కొత్త మార్గాల్లోకి మళ్లించడంపై వారి విద్యా సాంస్కృతిక కర్తవ్యాలను నెరవేర్చే దిశగా సామాజిక మాధ్యమ వేదికలు శక్తిమంతమైన సాధనాలుగా ఉపయోగపడతాయి. ఈ కీలక సంబంధం ఎలాంటిదో కొంచెం లోతుగా పరిశీలిద్దాం.

**ఇనుమడించిన సాదృశ్య సాన్నిహిత్యాలు:** భౌగోళిక ప్రాంతాల పరిధిలో లేని వారితో పాటు యువతరం, సాధారణంగా మ్యూజియం ప్రత్యక్ష సందర్శనపై అనాసక్తిగల వ్యక్తుల సహా విస్తృత వీక్షక సమూహానికి ప్రదర్శనశాలలు చేరువ కావడంలో సామాజిక మాధ్యమాలు ఎంతగానో దోహదం చేస్తాయి.

**మెరుగైన అనుసంధానం :** సామాజిక మాధ్యమాల ద్వారా ప్రదర్శనశాలలు ఆన్‌లైన్ సమూహాలను సృష్టించవచ్చు. అలాగే సందర్శకుల్లో మనమంతా ఒకటేననే భావనను ప్రోది చేయవచ్చు.

**ప్రదర్శనలపై ప్రచారం:** వివిధ కార్యక్రమాలు, ప్రదర్శనలు, ఇతరత్రా కార్యకలాపాలపై హాజరును, ఆసక్తిని ప్రోత్సహించడంలో మాధ్యమాలు కీలక ఉపకరణలు కాగలవు. అయినప్పటికీ ప్రదర్శన శాలలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అవేమిటంటే ...

**పోటీతత్వం:** సామాజిక మాధ్యమ వేదికలు ఎంతో రద్దీగా ఉంటాయి. కాబట్టి ప్రదర్శనశాలలు తమనుతాము ప్రభావశీలంగా ప్రేక్షకుల ముందు నిలబెట్టుకోవాలి.

**సారాంశ సృష్టి:** ఆకర్షణీయ, సముచిత సారాంశం దిశగా సుస్థిర ప్రణాళిక రూపకల్పన

**సౌలభ్యం:** ప్రదర్శనశాలలు తమ సామాజిక మాధ్యమ ఉనికిని విభిన్న ప్రేక్షకులు అభిరుచికి, వేర్వేరు అభ్యసన రీతులకు తగువిధంగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

**ప్రభావ మూల్యాంకనం:** సామాజిక మాధ్యమాల ద్వారా కృషి ప్రభావ మూల్యాంకనం, దాని విలువలను ప్రదర్శించడం కోసం నిర్దిష్ట కొలమానాలు, విశ్లేషణ అవసరం.

**వర్చువల్ ఉనికి:** వాస్తవిక సాదృశ్య పర్యటన, అనుభవాల దిశగా సామాజిక మాధ్యమ వీక్షకులను ఆకర్షించడం కోసం ప్రదర్శనశాలలు ప్రత్యక్ష వీడియో ప్రసారాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. తద్వారా తమ కళావస్తు సేకరణను ఎక్కడి నుంచైనా తిలకించే వీలు కల్పించగలవు.

**సామాజిక మాధ్యమాల్లో ప్రభావశీల వ్యక్తులు:** సంబంధిత రంగంలో కృషి చేసే ప్రభావశీల వ్యక్తులతో సంయుక్తంగా పనిచేయడం ద్వారా కొత్త ప్రేక్షకులను ఆకర్షించడం, వారికి చేరువ కావడం సులువవుతుంది.

**కొత్త వేదికలు:** ప్రదర్శనశాలలు తమ ఔచిత్యం నిలబెట్టుకోవాలంటే సరికొత్త వేదికల గురించి తెలుసుకుంటే సరికొత్త వేదికలను రూపొందించుకుంటూ తదనుగుణ వ్యూహాలు తయారు చేసుకోవడం ప్రధానం.

- ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం తన మాధ్యమ విభాగాలు, పోర్టళ్ల ద్వారా ప్రపంచవ్యాప్త కళా చరిత్ర ఔత్సాహికుల కోసం ఆన్‌లైన్‌లో తనదైన డిజిటల్ ఉనికిని ప్రస్ఫుటంగా చాటుకుంటోంది.
- కళావస్తు ప్రదర్శన శాలలు, సాంస్కృతిక కేంద్రాలు తక్షణ సమాచార విజ్ఞాన కేంద్రాలుగా పనిచేస్తాయి. ఈ మేరకు చక్కగా రూపుదిద్దిన ప్రదర్శనలతో పాటు ఉపన్యాసాలు, చర్చాగోష్ఠులు, విద్యా సదస్సులు వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సందర్శకులు కళ, చరిత్ర సహా విభిన్న సంస్కృతులను కూలంకషంగా తెలుసుకోవచ్చు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సృజనాత్మకత పెంపు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం.. విభిన్న వర్గాల మధ్య సంభాషణ అవగాహనకు దోహదం చేయడంలో ప్రదర్శన శాలలు కీలక పాత్ర పోషిస్తాయి.

'యోజన' సౌజన్యంతో..

### విద్య, ఉద్యోగ సమాచారం

**లిక్విడ్ ప్రొపల్షన్ సెంటర్‌లో...**

**ఇస్రో పరిధిలోని లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 30
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, హెవీ వెహికల్ డ్రైవర్, టెక్నీషియన్, లైట్ వెహికల్ డ్రైవర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 10
- వెబ్‌సైట్: www.lpsc.gov.in

**ఐసీఎంఆర్‌లో...**

**ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌లేషనల్ వైరాలజీ అండ్ ఎయిడ్స్ రీసెర్చ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: అప్పర్ డివిజన్ క్లర్క్, ఎల్‌డీసీ
- అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: https://www.nari.-icmr.res.in

**బెల్‌లో..**

**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 11
- పోస్టులు: ప్రాజెక్ట్ ఇంజినీర్
- అర్హతలు: సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 23
- వెబ్‌సైట్: https://bel-india.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# యువతి శరణాలయాన్ని స్థాపించింది ఎవరు?

**ఆగస్టు 15 తరువాయి**

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఆధునిక తెలంగాణ చరిత్ర**



**23. కింది వాటిలో భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన సంస్థలు, వాటి సంవత్సరాలు జతపరచండి.**
ఎ. అహింసా సమాజం 1. 1906
బి. జగన్ మిత్రమండలి 2. 1912
సి. ధర్మ ప్రచారిణి సభ 3. 1911
డి. మన్య సంఘం 4. 1910
1) ఎ–2, బి–1, సి–4, డి–3
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–3, బి–4, సి–1, డి–2
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**24. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. తెలంగాణ చరిత్రలో జమలాపురం కేశవరావును సర్దార్ అని పిలుస్తారు
బి. భారతదేశ చరిత్రలో వల్లభాయ్ పటేల్‌ను సర్దార్ అని పిలుస్తారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**25. కింద పేర్కొన్న పత్రికలు, వాటి సంపాదకులను జతపరచండి.**
ఎ. తెనుగు 1. షబ్నవీస్ వెంటరావు నరసింహారావు
బి. శోభ 2. దేవులపల్లి రామానుజరావు
సి. నీలగిరి 3. వెంకట దత్తాత్రేయ శర్మ
డి. దక్కన్ కేసరి 4. ఒద్దిరాజు సీతారామచంద్రరావు
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–1, సి–2, డి–4
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–4, బి–2, సి–1, డి–3

**26. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. జే ఎన్ ముత్తయ్య ది పంచమ అనే అంగ్లపత్రికను దళితుల కోసం స్థాపించారు
బి. శ్యాం సుందర్ దేబర్న్ అనే గ్రంథాన్ని దళితుల సమస్యలపై రచించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండూ కావు

**27. తెలంగాణలో ఆది హిందూ ఉద్యమం గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. 1931 జనాభా లెక్కల్లో దళితులను ఆది హిందువులుగా పరిగణించారు
బి. ఈ ఉద్యమానికి భాగ్యరెడ్డి వర్మ నేతృత్వం వహించారు
సి. ఫ్రీ భోజనం పేరుతో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు
డి. దళితులను ఆది హిందువులుగా పిలవాలని భాగ్యరెడ్డి వర్మ సూచించారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ

**28. తెలుగు భాష పరిరక్షణ కోసం ఏర్పడ్డ సాహితీ వేదికలను, వాటి స్థాపకులను జతపరచండి.**
ఎ. సాధన సమితి 1. కాళోజి నారాయణ రావు
బి. వైతాళిక సమితి 2. రావి నారాయణ రెడ్డి
సి. నవ్య సాహితి సమితి 3. వెల్దుర్తి మాణిక్యరావు
డి. సాహితీ మేఖల 4. అంబటిపూడి వెంకటరత్నం
1) ఎ–3, బి–1, సి–2, డి–4
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–1, బి–4, సి–3, డి–2

**29. హైదరాబాద్‌లో కింద పేర్కొన్న సంస్థలు, అవి స్థాపించిన సంవత్సరాలను జతపరచండి.**
ఎ. హైదరాబాద్ యంగ్ మెన్స్ యూనియన్ 1. 1916
బి. థియోసాఫికల్ సొసైటీ 2. 1892
సి. బ్రహ్మ సమాజ్ 3. 1882
డి. ఆర్య సమాజ్ 4. 1914
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–1, బి–3, సి–4, డి–2
3) ఎ–3, బి–4, సి–1, డి–2
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**30. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. 1938, జూలై 29న ఇది ప్రారంభించారు
బి. దీని స్థాపకులు స్వామి రామానంద తీర్థ
సి. ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం, ప్రాథమిక హక్కులు కాపాడాలని ఇది డిమాండ్ చేసింది
డి. 1938, సెప్టెంబర్ 8న నిజాం దీన్ని నిషేధించారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**31. నిజాం నిరంకుశత్వంపై హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 1938లో నిర్వహించిన సత్యాగ్రహానికి వివిధ ప్రాంతాల్లో నేతృత్వం వహించిన నాయకులను జతచేయండి.**
ఎ. హైదరాబాద్ 1. కాళోజి నారాయణ రావు
బి. వరంగల్ 2. రావి నారాయణ రెడ్డి
సి. ఖమ్మం 3. గోవిందరావు
డి. ఔరంగాబాద్ 4. జమలాపురం కేశవరావు
1) ఎ–2, బి–1, సి–4, డి–3
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–3, బి–1, సి–2, డి–4

**32. కింద పేర్కొన్న సంస్థలు వాటి ముఖ్య నాయకులను జతచేయండి.**
ఎ. హైదరాబాద్ యంగ్ మెన్స్ యూనియన్ 1. వామన్ నాయక్
బి. హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్ 2. నారాయణ గోవింద్ వెల్లింకార్
సి. థియోసాఫికల్ సొసైటీ 3. రామస్వామి అయ్యర్
డి. బ్రహ్మసమాజ్ 4. కేశవరావు కోరాట్కర్
1) ఎ–1, బి–2, సి–3, డి–4 2) ఎ–1, బి–4, సి–3, డి–2
3) ఎ–4, బి–3, సి–2, డి–1 4) ఎ–2, బి–3, సి–4, డి–1

**33. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. వెట్టి అంటే నిర్బంధ కూలీ
బి. భగేలా అంటే – కట్టుబడిన కార్మికుడు
సి. సర్ఫ్ ఏ ఖాస్ అంటే – రాచరిక భూములు
డి. చెరువు నుంచి నీటిని పంపిణీ చేసే వ్యక్తి – నీరటికాడు
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

**34. హైదరాబాద్ సంస్థానంలో దళితుల అభ్యున్నతికోసం పనిచేసిన నాయకులు, వారి సంస్థలను జతచేయండి.**
ఎ. జీ హెచ్ సుబ్బయ్య 1. హైదరాబాద్ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్
బి. అరిగె రామస్వామి 2. ఆది హిందూ జాతియోన్నత సభ
సి. బీఎస్ వెంకట రావు 3. హైదరాబాద్ స్టేట్ డిప్రెస్డ్ క్లాసెస్ అసోసియేషన్
డి. గౌతం 4. ఆది హిందూ సామాజిక సేవ సంస్థ
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–4, సి–1, డి–2
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–2, బి–1, సి–4, డి–3

**35. హైదరాబాద్‌లో స్థాపించిన సంస్థలు, వాటి ముఖ్య నాయకులను జతపరచండి.**
ఎ. దక్కన్ హ్యూమానిటేరియన్ లీగ్ 1. అఘోరనాథ ఛటోపాధ్యాయ
బి. బ్రదర్ హుడ్ క్లబ్ 2. రాజా మురళి మనోహర్
సి. హింద్ సోషల్ క్లబ్ 3. కమల పర్షాద్ జీ
డి. ఆర్య సమాజ్ 4. బాల ముకుంద్
1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–2, సి–1, డి–4
3) ఎ–4, బి–1, సి–2, డి–3
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**36. నిజాం ప్రభుత్వానికి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌కు మధ్య జరిగిన ఐక్యత చర్చల గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధులుగా మందుముల నరసింగ రావు, కాశీనాథ్ వైద్య పాల్గొన్నారు
బి. నిజాం ప్రతినిధులుగా నవాబ్ అలి యార్ జంగ్, నవాబ్ బహదూర్ యార్ జంగ్ పాల్గొన్నారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరైనవి కావు

**37. నిజాం రాజ్యంలో మహిళా సాధికారత కోసం ఏర్పడిన సంఘాలు, వాటి స్థాపకులను జతపరచండి.**
ఎ. భారత మహిళా సమాజం 1. నడింపల్లి సుందరమ్మ
బి. ఆంధ్ర సోదరి సమాజం 2. సీతా బాయి
సి. ఆంధ్ర మహిళా సభ 3. యామిని పూర్ణ తిలకం
డి. యువతి శరణాలయం 4. దుర్గాబాయి దేశ్‌ముఖ్
1) ఎ–2, బి–1, సి–4, డి–3
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–3, బి–4, సి–1, డి–2
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**38. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. నిజాం సంస్థాన విలీన ఉద్యమంలో కోదాటి నారాయణరావు రేపాల శిబిరాన్ని నిర్వహించారు
బి. కోదాటి నారాయణ రావుకు సహకార విభూషణ అనే బిరుదు ఉంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**39. హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| సమావేశం | అధ్యక్షులు |
|---|---|
| ఎ. కాకినాడ (1923) | 1. మాధవరావు అనయ్ |
| బి. బొంబయి (1926) | 2. వైఎం కాలే |
| సి. పుణె (1928) | 3. ఎన్.సి. కేల్కర్ |
| డి. అకోలా (1931) | 4. రామచంద్రనాయక్ |

1) ఎ–1, బి–2, సి–3, డి–4 2) ఎ–2, బి–4, సి–3, డి–1
3) ఎ–3, బి–1, సి–4, డి–2 4) ఎ–4, బి–3, సి–2, డి–1

**40. నిజాం రాజ్యంలో ఆర్య సమాజ్ కార్యకలాపాల గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. 1892లో హైదరాబాద్‌లో ఆర్య సమాజ్‌ను స్వామి నిత్యానంద స్థాపించారు
బి. ఆర్య సమాజ్‌లో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు
సి. నిజాం సంస్థానంలో ధరూర్ (Dharur) లో ఆర్య సమాజ్ తొలి శాఖ స్థాపించారు
డి. నిజాం నుంచి ఆర్య సమాజ్‌కు పూర్తి సహకారం అందింది
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**41. నిజాం కాలంలో ఎవరి ఉమ్మడి ఆధ్వర్యంలో దక్కన్ విమానయాన సంస్థ ఏర్పడింది?**
1) నిజాం ప్రభుత్వం – విక్టోరియా ఎయిర్ లైన్స్
2) నిజాం ప్రభుత్వం – టాటా ఎయిర్ లైన్స్
3) నిజాం ప్రభుత్వం – లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్
4) నిజాం ప్రభుత్వం – డకోటా ఎయిర్ లైన్స్

**42. హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించి కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. 1918లో హైదరాబాద్‌లో పేపర్ కరెన్సీ ప్రవేశపెట్టారు
బి. 1919లో సివిల్ సర్వీసెస్ కమిటీ ఏర్పాటు
సి. 1925లో దక్కన్ రేడియో ప్రారంభం
డి. 1938లో పరిశ్రమలను ప్రోత్సహించడానికి నుమాయిష్ ఏర్పాటు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

**43. కింది వాటిని జతపరచండి.**
ఎ. జై తెలంగాణ 1. పీ జనార్దన్ రెడ్డి
బి. తెలుగు గడ్డ 2. ఎస్ సత్యనారాయణ
సి. తెనుగు వాణి 3. మునీర్ జమాల్
డి. లీడర్ 4. మామిడి రమాకాంతరావు
1) ఎ–2, బి–3, సి–4, డి–1
2) ఎ–4, బి–1, సి–2, డి–3
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 23.1 | 24.3 | 25.4 | 26.3 |
| 27.4 | 28.1 | 29.2 | 30.4 |
| 31.1 | 32.2 | 33.4 | 34.1 |
| 35.3 | 36.3 | 37.1 | 38.3 |
| 39.1 | 40.1 | 41.2 | 42.3 |
| 43.2 | | | |

డా.మంతెన రవికుమార్
విషయ నిపుణులు
ఆలూర్,నిజామాబాద్

